ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ అన్ని నియోజకవర్గాల్లో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA
# విజ్ఞాన్ పత్రిక
తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)
APTEL/2024/89102

సంపుటి : 02 సంచిక : 119 చీఫ్ ఎడిటర్.. కలికి ఉదయ్ కుమార్ రెడ్డి, పేజీలు : 08, వెల రూ. 1/- శనివారం - 30 - మే - 2026

### హర్మూజ్ వద్ద టోల్ వసూలుపై..
## ఒమన్‌కు అమెరికా హెచ్చరికలు




- టోల్ వసూలు చేస్తే.. సహించేది లేదు
- హర్మూజ్ వద్ద టోల్ వసూలు చేసే విధానాన్ని అమెరికా ఎప్పటికీ సహించదు
- యుద్ధం ముగించే విషయంపై అమెరికా-ఇరాన్‌లు ఒక ఒప్పందానికి చేరువలో ఉన్నాయి

### ఇరాన్‌తో ఒప్పందంపై పురోగతి..
## ఇంకా తుది దశకు చేరలేదన్న అమెరికా




- ఇరాన్‌తో అణు ఒప్పందం ఇంకా కుదరలేదన్న జేడీ వాన్స్
- చర్చల్లో పురోగతి ఉందని వ్యాఖ్య
- కీలక అంశాలపై రెండు దేశాలు దగ్గరవుతున్నాయని వెల్లడి
- యురేనియంపై ప్రతిష్టంభన కొనసాగుతోందన్న ఉపాధ్యక్షుడు

## సంక్షేమ పథకాలకు కూడా డిజిటల్ కరెన్సీ... ఆర్బీఐ యోచన
డిజిటల్ కరెన్సీ వినియోగాన్ని విస్తృతం చేయాలనుకుంటోన్న ఆర్బీఐ




- డిజిటల్ కరెన్సీ పైలట్ ప్రాజెక్టును మరింత విస్తరించాలని నిర్ణయం
- వార్షిక నివేదికలో పొందుపరిచిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



### పెట్టుబడుల ఆకర్షణలో...
## తమిళనాడుకు ఏపీ పోటీనిస్తుంది
### 'పెట్టుబడులను రాబట్టడంలో చొరవ చూపుతున్న మిమ్మల్ని అభినందిస్తున్నా...

అమరావతి: పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ కచ్చితంగా తమిళనాడుకు ఆరోగ్యకరమైన పోటీ ఇస్తుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పెట్టుబడిదారులను ఉద్దేశించి తమిళనాడు పరిశ్రమల శాఖ మంత్రి కీర్తన మాట్లాడిన వీడియోను ట్యాగ్ చేశారు. 'పెట్టుబడులను రాబట్టడంలో చొరవ చూపుతున్న మిమ్మల్ని అభినందిస్తున్నా. ప్రతి మంత్రీ తమ రాష్ట్రాన్ని మార్కెటింగ్ చేసుకోవడంపై దృష్టి పెట్టాలి. పెట్టుబడిదారులతో చర్చలు జరపడం, ఉపాధి కల్పించే వారిలో నమ్మకాన్ని పెంపొందించడం చాలా అవసరం. దేశ అభివృద్ధిని వేగవంతం చేయడంలో రాష్ట్రాలు చొరవ చూపడాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కూడా ప్రోత్సహిస్తారు' అని లోకేశ్ పేర్కొన్నారు. లోకేశ్ పోస్టుకు కీర్తన స్పందించారు. 'తమిళనాడు ప్రజలకు, ముఖ్యంగా నేను ప్రాతినిధ్యం వహిస్తున్న యువతకు అవకాశాలు కల్పించడానికి.. చిత్తశుద్ధి, వినయం, పట్టుదలతో కష్టపడి పనిచేస్తూనే ఉంటాను' అని పేర్కొన్నారు.

### 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే
# శ్రేణులు సిద్ధం కావాలి

### గొడ్డలి పార్టీకి అధికారం పోయినా..
### అహంకారం తగ్గలేదని ధ్వజం

- ★ పెన్నా, బనకచర్లతో గోదావరి-కావేరి అనుసంధానం
- ★ సాకారమైతే రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం



అమరావతి: 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గొడ్డలి పార్టీకి అధికారం పోయినా, ప్రతిపక్ష హోదా కూడా దక్కకపోయినా అహంకారం మాత్రం తగ్గలేదని దుయ్యబట్టారు. రాజకీయాల్లో అధొక విలువల్లేని పార్టీ అని ధ్వజమెత్తారు. 'గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్.. ఎన్డీయే ఎగైన్ అండ్ ఎగైన్' అంటూ కార్యకర్తలతో నినాదాలు చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి సంతకం డీఎస్సీపై చేశాం. వైకాపా నేతలు కోర్టులో పిటిషన్లు వేసినా అడ్డంకులు తొలగించుకుని ఉద్యోగాలిచ్చాం. ఏడాది తర్వాత ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. అసాక్షి పేపర్‌లో ఏదో రాస్తారు. తర్వాత ఆ పార్టీ నాయకులు మాట్లాడతారు. లేని సమస్య సృష్టించాలని చూస్తున్నారు. వైకాపా నైజమే అంత. వాళ్లు కరడుగట్టిన నేరస్థులు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. మిగతా 2 లో





### కర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు...
## రాహుల్ గాంధీతో షర్మిల భేటీ

- భేటీలో షర్మిల భర్త అనిల్ కుమార్, కేసీ వేణుగోపాల్
- కర్ణాటక నుంచి రాజ్యసభ సీటు కోరుతున్నట్లు కథనాలు
- వైఎస్ఆర్టీపీని విలీనం చేసిన సమయంలో రాజ్యసభ హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్ఠానం

అమరావతి: కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. మిగతా 2 లో




## తడిసిన ధాన్యం సహా ప్రతి గింజనూ కొంటాం

- వరి ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై మంత్రి మీడియా సమావేశం
- ప్రతిపక్షాలు కావాలనే విమర్శలు చేస్తున్నాయని మండిపాటు
- 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా
- ఇప్పటికే 62 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించినట్లు వెల్లడి
- ఇప్పటికే రూ.13,050 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్న మంత్రి

హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్ల అంశంపై ప్రతిపక్షాల

## యూనిఫైడ్ కార్డ్ రూపొందించాలి
# సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు...
### తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

- ★ నిజమైన అర్హులకు పథకాలు మరింత ఖచ్చితంగా చేరుతాయి
- ★ ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ది చేకూరుతోందో ఈ కార్డ్ ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలి
- ★ అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి
- ★ ప్రత్యేక యునిక్ ఐడెంటీటీ నంబర్ ఇచ్చేలా ఆలోచన



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. త్వరలోనే యూనిఫైడ్ కార్డ్ రూపొందించాలని నిర్ణయించింది. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డ్ ద్వారా స్పష్టంగా తెలిసేలా ఈ కార్డును రూపొందించాలి అని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ మిగతా 2 లో





### హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు...
### 'ఈగిల్ టీమ్' పేరిట విధులు

- తెలంగాణలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వ ఉద్యోగాలు
- హైడ్రా సంస్థలో... కబ్జాల తొలగింపు విధుల్లో నియామకం
- హైడ్రా ఈగిల్ టీమ్' పేరుతో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ
- ఈ ఉద్యోగం తమకు గౌరవం, ఆత్మవిశ్వాసం ఇచ్చిందని వెల్లడి
- వారి పనితీరుపై అధికారుల ప్రశంసలు

## హైదరాబాద్ ఒక టెక్ మెట్రోపాలిస్
### డిజిటల్ పవర్‌హౌస్‌గా తెలంగాణ

- ప్రభుత్వం తీసుకుంటున్న విధానపరమైన నిర్ణయాలతో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి
- ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సెంటర్లలో దేశంలోనే అగ్రగామి
- అసోచామ్-పీడబ్ల్యూసీ నివేదికలో వెల్లడి




హైదరాబాద్: దేశాన్ని ట్రిలియన్ డాలర్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా ముందుకు నడిపించడంలో తెలంగాణ డిజిటల్ పవర్‌హౌస్‌గా మారిందని అసోచామ్-పీడబ్ల్యూసీ నివేదిక తెలిపింది. మిగతా 2 లో

### ట్రబుల్ షూటర్ నుంచి కింగ్ మేకర్..
## ఇప్పుడు కింగ్.. డీకే ప్రస్థానం ఇదే

- దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ సీఎం పీఠం ఎక్కనున్న డీకే శివకుమార్
- ఒప్పందంలో భాగంగా ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా
- విద్యార్థి నాయకుడి స్థాయి నుంచి రాష్ట్ర అత్యున్నత పదవికి డీకే
- ఈడీ కేసు, జైలు జీవితం వంటి ఎన్నో సవాళ్లను అధిగమించిన నేత
- కాంగ్రెస్ ట్రబుల్ షూటర్‌గా, కనకపుర బండగా పేరుపొందిన శివకుమార్

కర్ణాటక: నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం.. ఎన్నో ఆటుపోట్లు, మరెన్నో విజయాలు.. పార్టీకి ట్రబుల్ షూటర్‌గా, ప్రత్యర్థులకు 'కనకపుర బండ'గా పేరుపొందిన ఒక క్షేత్రస్థాయి నాయకుడు ఇప్పుడు రాష్ట్ర అత్యున్నత పీఠాన్ని అధిరోహించబోతున్నారు. ఆయనే కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) అధ్యక్షుడు, ప్రస్తుత ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్. ముందుగా కుదిరిన అధికార మార్పిడి ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేయడంతో, కర్ణాటక నూతన సారథిగా మిగతా 2 లో



## నెరవేరిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని హామీ
### 3,532 కి.మీ.లతో దక్షిణ కోస్తా జోన్

- విశాఖ కేంద్రంగా కొత్త రైల్వే జోన్.. జూన్ 1 నుంచి కార్యకలాపాలు
- 4 డివిజన్లు.. 385 స్టేషన్లు
- ఏటా 100 మిలియన్ టన్నుల సరకు రవాణా
- జూన్ ఒకటి నుంచి అధికారిక కార్యకలాపాలకు సన్నద్ధం
- మూడు డివిజన్లకు పరిమితం కానున్న దక్షిణ మధ్య రైల్వే




అమరావతి: విశాఖపట్నం కేంద్రంగా రాష్ట్రంలో రైల్వే పరిధి అంతా కలిపి ఏర్పాటైన దక్షిణ కోస్తా జోన్.. 3,532 కిలోమీటర్ల మేర మిగతా 2 లో

VIGNAN PATRIKA APTEL/2024/89102
విజ్ఞాన్ పత్రిక
తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)



## ఇరాన్‌తో ఒప్పందంపై పురోగతి..
# ఇంకా తుది దశకు చేరలేదన్న అమెరికా

ఢిల్లీ: ఇరాన్‌తో అణు కార్యక్రమంపై జరుపుతున్న చర్చల్లో పురోగతి కనిపిస్తోందని, అయితే ఇప్పటికీ తుది ఒప్పందం కుదరలేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పష్టం చేశారు. గురువారం (28న) వాషింగ్టన్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన, కీలక అంశాలపై ఇరు దేశాలు దగ్గరవుతున్నప్పటికీ, ఒక సమగ్ర ఒప్పందానికి 'ఇంకా చేరుకోలేదని' వ్యాఖ్యానించారు. ఇరాన్‌ను అణ్వాయుధాల తయారీ నుంచి నిరోధించే లక్ష్యంతో దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఇరాన్ వద్ద ఉన్న శుద్ధిచేసిన యురేనియం నిల్వలు, యురేనియం శుద్ధి కార్యకలాపాల పరిధి వంటి అంశాలపై ఇంకా ప్రతిష్టంభన కొనసాగుతోందని జేడీ వాన్స్ వివరించారు. ఈ వ్యాఖ్యలు, గత కొన్ని నెలలుగా అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాన్ని సంపాదించకూడదనే కఠిన వైఖరిని ట్రంప్ ప్రభుత్వం అవలంబిస్తున్న విషయం తెలిసిందే. అయితే, మరోసారి సైనిక ఘర్షణలు తలెత్తకుండా దౌత్య మార్గాల్లోనే సమస్యను పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తోంది. దౌత్య మార్గాలు విఫలమైతే సైనిక చర్యకు కూడా అమెరికా సిద్ధంగా ఉందని, తమ బలగాలు 'లాక్డ్ అండ్ లోడెడ్'గా ఉన్నాయని జేడీ వాన్స్ గతంలో హెచ్చరించినప్పటికీ, యుద్ధాన్ని ఏ పక్షమూ కోరుకోవడం లేదని ఆయన పునరుద్ఘాటించారు. ఈ నెల మధ్యలో కూడా ఆయన మాట్లాడుతూ, చర్చల్లో 'చాలా పురోగతి' సాధించామని, ఇరు దేశాలు ఒక అవగాహనకు రావడానికి సుముఖంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇరాన్ అణు కార్యక్రమానికి కచ్చితమైన పరిమితులు విధించడం, యురేనియం నిల్వలను తగ్గించడం, శుద్ధి స్థాయిలపై పారదర్శకమైన నియంత్రణ తీసుకురావడం వంటి అంశాలపై చర్చలు కేంద్రీకృతమయ్యాయి. దౌత్య ప్రయత్నాలు విఫలమైతే ఇరాన్ అణు సామర్థ్యాలను గణనీయంగా దెబ్బతీసే శక్తి అమెరికాకు ఉందని, కానీ చర్చల ద్వారా పరిష్కారానికే తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని వాన్స్ తెలిపారు. మధ్యప్రాచ్యంలో స్థిరత్వాన్ని నెలకొల్పే విస్తృత ప్రయత్నాల్లో భాగంగా ఈ చర్చలు జరుగుతున్నాయి. తక్షణమే ఒప్పందంపై ఎలాంటి ప్రకటన వెలువడనప్పటికీ, ఇరుపక్షాలు తమ మధ్య ఉన్న భేదాభిప్రాయాలను తగ్గించుకుంటున్నాయని అధికారులు సూచిస్తున్నారు.

## హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు...
## 'ఈగిల్ టీమ్' పేరిట విధులు

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఓ వినూత్న నిర్ణయం, సమాజంలో మార్పునకు నాంది పలుకుతోంది. హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు కల్పించి, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపింది. ఈ చొరవ ద్వారా వారికి గౌరవప్రదమైన జీవనోపాధిని అందించి, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగస్వాములను చేసింది. ఈ బృందంలో 11 మంది ట్రాన్స్ మహిళలు, ఐదుగురు ట్రాన్స్ పురుషులు ఉన్నారు. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో చెరువులు, ప్రభుత్వ భూములపై అక్రమ కట్టడాలను తొలగించడంలో వీరు చురుగ్గా పాల్గొంటున్నారు. కబ్జాదారులు ఎంతటి పలుకుబడి ఉన్నవారైనా భయపడకుండా, నిర్భయంగా తమ విధులను నిర్వర్తిస్తున్నారు. వీరిని 'హైడ్రా ఈగిల్ టీమ్'గా పిలుస్తున్నారు. ఈ ఉద్యోగం తమకు కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, జీవితానికి కొత్త గుర్తింపును, ఆత్మగౌరవాన్ని ఇచ్చిందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా యూనిఫాం ధరించి విధులకు హాజరవడం తమకు ఎంతో గర్వకారణమని చెబుతున్నారు. ఇటీవల సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్‌లో 862 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని, మాదాపూర్‌లోని ఎదులకుంట చెరువును కబ్జాదారుల బారి నుంచి కాపాడటంలో ఈ బృందం కీలక పాత్ర పోషించింది. కబ్జాల తొలగింపు సమయంలో ప్రజలకు నచ్చజెప్పడం, మహిళలతో మాట్లాడి ఉద్రిక్తతలు తగ్గించడం, అధికారులు-ప్రజల మధ్య సమన్వయం చేయడంలో వీరు అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని హైడ్రా అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని ప్రశంసించారు. "గతంలో బతుకుదెరువు కోసం అడుక్కునేవాళ్లం. ఎక్కడికి వెళ్లినా హేళన చేసేవారు. పని అడిగితే ముఖం మీదే లేదనేవారు. కానీ, ఇప్పుడు యూనిఫాంలో విధులకు వెళుతుంటే అందరూ మర్యాదగా మాట్లాడుతున్నారు" అని తాన్ని రాయ్ ఆనందంగా చెప్పారు. "అవకాశం ఇస్తే ట్రాన్స్‌జెండర్లు ఏ రంగంలోనైనా రాణించగలరు. హైడ్రాలో మా విధులే దీనికి నిదర్శనం. ఇక్కడ అధికారులు, ఇతర సిబ్బంది మమ్మల్ని సమానంగా చూస్తారు" అని గాయత్రి తెలిపారు. ఈ ఉద్యోగం వల్ల వీరు ఇప్పుడు ఆర్థికంగా స్థిరపడి, తమ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా 'మేము కూడా సమాజానికి సేవ చేయగలం' అనే ఆత్మవిశ్వాసం వారిలో వెల్లివిరుస్తోంది.

## హర్మ్యూజ్ వద్ద టోల్ వసూలుపై..
# ఒమన్‌కు అమెరికా హెచ్చరికలు

ఢిల్లీ: మిత్రదేశమైన ఒమన్ కు అమెరికా గట్టి హెచ్చరికలు చేసింది. ఇరాన్‌తో కలిసి హర్మ్యూజ్ జలసంధి వద్ద నౌకల నుంచి టోల్ వసూలు చేస్తే.. సహించేది లేదని తేల్చి చెప్పింది. ఒకవేళ అలాంటి చర్యలకు దిగితే.. తమ ఆంక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. హర్మ్యూజ్ వద్ద టోల్ వసూలు చేసే విధానాన్ని అమెరికా ఎప్పటికీ సహించదని బెసెంట్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఒమన్ ఇరాన్‌తో కలిసి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఇలాంటి చర్యలకు దిగితే.. అమెరికా ఆర్థిక మంత్రిత్వశాఖ వారిని లక్ష్యంగా చేసుకుని ఆంక్షలు విధిస్తుందన్నారు. ఈ హెచ్చరికల అనంతరం.. టోల్ వసూలు చేసే ప్రణాళిక ఏదీ తమకు లేదని ఒమన్ నుంచి స్పష్టమైన హామీ వచ్చినట్లు బెసెంట్ తెలిపారు. ఒమన్ రాయబారితో తాను ఫోన్‌లో మాట్లాడానని ఆయన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సుంకం విధించే అంశంపై ఎలాంటి ప్రణాళికలు లేవని ఆయన తనతో చెప్పారన్నారు. ఇరుదేశాల మధ్య ఎన్నోఏళ్లుగా ఉన్న సత్సంబంధాలు.. అలాగే కొనసాగించాలని వారు కోరుకుంటున్నట్లు వెల్లడించారు.

ఇరాన్‌తో డీల్‌కి సిద్ధం..

యుద్ధం ముగించే విషయంపై అమెరికా- ఇరాన్‌లు ఒక ఒప్పందానికి చేరువలో ఉన్నాయని స్కాట్ బెసెంట్ తెలిపారు. అయితే, ట్రంప్ ఇంకా దీనిపై సంతకం చేయలేదని తెలిపారు. హర్మ్యూజ్‌లో స్వేచ్ఛా వాణిజ్యం కొనసాగించడం, ఇరాన్ తన వద్ద ఉన్న యురేనియం నిల్వలను అప్పగించడం, అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదనే ట్రంప్ డిమాండ్లను టెహ్రాన్ అంగీకరిస్తే.. ఒప్పందం సాధ్యమవుతుందన్నారు. ఇది పూర్తిగా అధ్యక్షుడి చేతుల్లోనే ఉందన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాలో ఇబ్బందులపై ఆర్థిక మంత్రి మాట్లాడారు. మే నెలలో చమురు ధరలు 10 శాతం తగ్గాయన్నారు. హర్మ్యూజ్ వద్ద 2వేల నౌకలు నిలిచిపోయినట్లు వెల్లడించారు. ఉద్రిక్తతలు తగ్గిన తర్వాత.. చమురు ధరలు సాధారణ స్థితికి వస్తాయన్నారు. ఇక, ఇరాన్‌తో ఒక ఒప్పందానికి దగ్గరగా ఉన్నామని.. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా పేర్కొన్నారు. అయితే, ఇందులో కొన్ని చిక్కుముడులు ఇంకా అలాగే ఉన్నాయన్నారు. వాటిపై కూడా చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. త్వరలోనే ఇందులో పురోగతి సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సంక్షేమ పథకాలకు కూడా డిజిటల్ కరెన్సీ... ఆర్బీఐ యోచన

ఢిల్లీ: డిజిటల్ కరెన్సీని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రిటైల్ రంగానికి కూడా విస్తరించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) యోచిస్తోంది. డిజిటల్ కరెన్సీ వినియోగాన్ని విస్తృతం చేయనున్నట్లు ఆర్బీఐ తన వార్షిక నివేదికలో పొందుపరిచింది. ఈ క్రమంలో డిజిటల్ కరెన్సీ పైలట్ ప్రాజెక్టును మరింత విస్తరించనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరాలలో గుజరాత్, పుదుచ్చేరి, చండీగఢ్‌లలో నగదు బదిలీ పథకాల కింద డిజిటల్ కరెన్సీని ప్రయోగాత్మకంగా పరిశీలించినట్లు ఆర్బీఐ తెలిపింది. రేషన్ లబ్ధిదారులకు కూడా ఆహార సబ్సిడీని సీబీడీసీ ద్వారా అందించారు. లబ్ధిదారులకు అందిన నిధులను రేషన్ షాపులు, ఎంపిక చేసిన వ్యాపారుల వద్ద వస్తువుల కొనుగోలుకు మాత్రమే ఉపయోగించేలా చూశారు. దీనిని మరింత విస్తరించాలని ఆర్బీఐ భావిస్తోంది. ఇకముందు సీబీడీసీ పైలట్ ప్రాజెక్టులో మరింత మందిని భాగస్వాములుగా చేయాలని భావిస్తున్నట్లు ఆర్బీఐ తన నివేదికలో పేర్కొంది.

## తడిసిన ధాన్యం సహా
# ప్రతి గింజనూ కొంటాం

హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్ల అంశంపై ప్రతిపక్షాలు కావాలనే రాజకీయ విమర్శలు చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ ఏడాది తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోలు కోసం చేస్తున్నంత ఖర్చు భారతదేశ చరిత్రలో ఏనాడూ ఏ ప్రభుత్వమూ చేయలేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే అంగీకరించిందని గుర్తు చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా వరి కొనుగోళ్లు జరపడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని మంత్రి వెల్లడించారు.

చివరి గింజ వరకు కొంటాం

రైతులను ఆదుకుంటామంటూ బీజేపీ నాయకులు క్షేత్రస్థాయిలో నాటకీయ నిరసనలు చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల విధానం ప్రకారమే తాము ధాన్యాన్ని సేకరిస్తున్నామని, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ యాసంగి సీజన్ పంటలో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండిందని, అందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఇందులో కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని ముందే చెప్పిందని వెల్లడించారు. మిగిలిన అదనపు ధాన్యాన్ని రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వమే అప్పు చేసి మరి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు.

తడిసిన ధాన్యం కూడా కొనుగోలు

ఈ యాసంగి పంటలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు మంత్రి తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, అక్కడ రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించామని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఇప్పటికే రూ.13,050 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.

రవాణా కోసం ప్రత్యేక చర్యలు

ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇసుక లారీలను, అలాగే ఇతర ఫ్యాక్టరీల్లో నడిచే భారీ వాహనాలను కూడా ధాన్యం సేకరణకు ఉపయోగించాలని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఇందుకోసం వాహనాలను కేటాయించాలని ఆయా యాజమాన్యాలను కోరినట్లు తెలిపారు. అయితే, ప్రస్తుతం హమాలీల కొరత కొంత వేధిస్తోందని, బీహార్, బెంగాల్ రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికులపైనే ఇందుకు ఎక్కువగా ఆధారపడాల్సి వస్తోందని మంత్రి వివరించారు. ఈ ఇబ్బందులను కూడా అధిగమించి కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే
# శ్రేణులు సిద్ధం కావాలి

మొదటి పేజి తరువాయి

అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక 16 వేల ఉద్యోగాలుఇస్తే సంతోషించాల్సింది పోయి కుట్రలు చేస్తున్నారు. సాక్ష్యాలుంటే ఇవ్వండి.. చర్యలు తీసుకుంటాం. తప్పుడు ప్రచారాలు చేసే వైకాపా నేతల్ని నడిరోడ్డులో నిలబెడతా. ప్రవర్తనే కార్యకర్తలు, నేతలు, పార్టీకి శ్రీరామరక్ష. డబ్బు కావాలంటే మళ్లీ సంపాదించుకోవచ్చు. ప్రవర్తన దెబ్బతింటేమరక పడుతుంది. అలాంటివి అంటనీయొద్దు. రాజకీయ నాయకుడికి భావోద్వేగాలను నియంత్రించుకునే ఓపిక ముఖ్యం. నోరు జారితే శాశ్వతంగా గుర్తుంటుంది. పర్చూరులో ఒక నాయకుడు తన ఆస్తిని అమ్మి ఎస్సీ వ్యక్తిని సర్పంచిగా గెలిపించారు. కార్యకర్తలకు నీతి, నిజాయతీగా డబ్బు సంపాదించే మార్గం చూపాలి. అందుకే ఐఎస్‌బీని కన్సల్టెంట్‌గా నియమించాం. 2029 ఎన్నికల్లో మహిళలకు తెదేపా తరఫున 33% టికెట్లిస్తామని కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేశ్ చెప్పారు. నాకేం అభ్యంతరం లేదు. ఎన్నికల్లో పోటీకి ఆడబిడ్డలు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి. మహిళా రిజర్వేషన్ కోసం పోరాడతాం.. ప్రధాని మోదీ కూడా మహిళా రిజర్వేషన్లపై స్పష్టంగా ఉన్నారు. ఒకవేళ వీలు కాకుంటే తెదేపా తరఫున అమలు చేస్తాం.

పార్టీ నేతలు, కార్యకర్తలందరూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి. 2029 ఎన్నికలకూ ఇప్పటి నుంచే సిద్ధం కావాలి. 2024 ఎన్నికల్లో మాదిరిగానే భేషజాలు లేకుండా పనిచేయాలి. అన్ని ఎన్నికల్లోనూ మళ్లీ మళ్లీ మనమే గెలవాలి. జీవితాంతం ప్రజాసేవలో కొనసాగాలనే ఆలోచన ప్రజాప్రతినిధులకు ఉండాలి. ఎన్నికలెప్పుడో వస్తాయి.. అప్పుడు సరిచేసుకుంటామంటే చేయిదాటిపోతుంది. ఎన్డీయే పార్టీలతో సఖ్యతగా ఉండాలి. ఎన్నికలప్పుడు కలిసొస్తారులే అనుకుంటే సరికాదు. మీ ప్రాంతాల్లో ప్రజామోదం పొందండి.. పార్టీ మిమ్మల్ని అన్ని విధాలా గౌరవిస్తుంది. సూపర్‌సిక్స్, బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీపై గతంలో బ్రహ్మాండంగా ప్రచారం చేశారు. ఓట్లు వేయించారు. ఇప్పుడు వారందరికీ ప్రభుత్వం లబ్ధి కల్పిస్తోంది. దాన్ని ప్రజలకు వివరించే బాధ్యత కార్యకర్తలే తీసుకోవాలి. పథకాలు, పనులు సరిగా అమలవుతున్నాయో లేదో కూడా మీరే చూడాలి.

1,875 క్లస్టర్లలో.. 12 దేశాల్లో 18 కేంద్రాల్లో వర్చువల్ మహానాడు ఒక పెద్ద ప్రయోగం. లక్షల మంది హాజరైన వర్చువల్ మహానాడు చరిత్ర సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పార్టీలకు రోల్‌మోడల్‌గా నిలిచింది.

పెన్నా, బనకచర్లతో గోదావరి- కావేరి అనుసంధానం

పెన్నా, బనకచర్ల ద్వారా గోదావరి- కావేరి నదుల అనుసంధానంపై కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఇది సాకారమైతే రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. సీఎం అంటే కామన్ మ్యాన్.. సాధారణ ప్రజలకు ఎంత అందుబాటులో ఉంటే పేదలకు అంత న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రగతి అనేది ఐచ్ఛికం కాదు తప్పనిసరి అని, ప్రగతి లేకుంటే సుస్థిరత ఉండదని స్పష్టం చేశారు.

## కర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు...
# రాహుల్ గాంధీతో షర్మిల భేటీ

అమరావతి: కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. కర్ణాటకలో త్వరలో రాజ్యసభ ఎన్నికలు ఉన్నాయి. ఇలాంటి సమయంలో ఆమె పార్టీ అగ్రనాయకుడితో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీలో జరిగిన ఈ భేటీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉన్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ సీటును షర్మిల కోరుతున్నట్లు మీడియాలో ప్రచారం సాగుతోంది. వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన సమయంలో షర్మిలకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం రాజ్యసభ సీటును హామీ ఇచ్చిందని తెలుస్తోంది. ఇప్పుడు కర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో, ఏపీలో పార్టీని బలోపేతం చేయడానికి, రాజ్యసభలో కాంగ్రెస్ తరఫున ఏపీ గొంతును వినిపించడానికి తనకు రాజ్యసభ సీటును ఇవ్వాలని ఆమె కోరుతున్నారని తెలుస్తోంది. రాహుల్ గాంధీతో భేటీ అనంతరం షర్మిల కారులో వెళుతుండగా మీడియా పలకరించింది. ఈ సమావేశంలో ఎప్పటిలా సాధారణ సమీక్ష జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఏపీ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు చెప్పారు. రాహుల్ గాంధీతో భేటీలో షర్మిలతో పాటు ఆమె భర్త అనిల్ కుమార్ కూడా పాల్గొన్నారు.

# నెరవేరిన ఆంధ్రప్రదేశ్
# పునర్విభజన చట్టంలోని హామీ

మొదటి పేజి తరువాయి

3,532 కిలోమీటర్ల మేర ఉండనుంది. దీనిని రూట్ కిలోమీటర్లుగా పేర్కొంటారు. ఇక డబుల్‌లైన్, ట్రిబుల్ లైన్ తదితరాలు అన్నీ కలిపితే ట్రాక్ 6,454 కి.మీ. మేర ఉంటుంది. కొత్త జోన్‌లో అధికారిక కార్యకలాపాలు జూన్ ఒకటి నుంచి మొదలుకానుండగా, దీనికి సంబంధించి రైల్వే అధికారులు ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు. సరిహద్దులు, ఉద్యోగులు, స్టేషన్లు.. తదితరాలన్నింటినీ ఖరారు చేస్తున్నారు. కొత్త జోన్ మ్యాప్ రూపకల్పన కూడా తుది దశలో ఉంది. ఇప్పటి వరకు దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఉన్న విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు ఈ కొత్త జోన్‌లోకి వస్తాయి. తూర్పుకోస్తా రైల్వే జోన్‌లో వాల్తేరు డివిజన్ ఉండగా, దీని స్థానంలో కొత్తగా విశాఖపట్నం డివిజన్ ఏర్పాటు చేశారు. ఇది కూడా కొత్త జోన్‌లోకి వస్తుంది. దీంతో మొత్తం నాలుగు డివిజన్లతో దక్షిణ కోస్తా జోన్ ఉంటుంది.

మొత్తం 385 స్టేషన్లు ఈ జోన్‌లోకి వస్తాయి. నాలుగు డివిజన్లలో కలిపి 62 వేల మంది ఉద్యోగులు కొత్త జోన్‌లో పనిచేస్తారు. వీరే కాకుండా.. జోన్ ప్రధాన కార్యాలయం ఉండే విశాఖలో 128 మంది గెజిటెడ్ అధికారులు, 1,100 మంది నాన్‌గెజిటెడ్ అధికారులు ఉంటారు. రూ.15,500 కోట్ల ఆదాయం. ఈ జోన్ పరిధిలో ఏటా 100 మిలియన్ టన్నుల సరకు రవాణా జరగనుంది. రాష్ట్రంలో ఉన్న పోర్టులు, పరిశ్రమల ద్వారా సరకు రవాణా మరింత పెరిగే అవకాశం ఉంటుంది. సరకు రవాణా, ప్రయాణికుల ద్వారా ఏటా రూ.15,500 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా.

జూన్ ఒకటి నుంచి ఏం జరుగుతుంది..

దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుపై ఈ నెల 5న రైల్వేశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. జూన్ ఒకటి నుంచి జోన్ ప్రారంభమవుతుందని అందులో పేర్కొంది. గత ఏడాది అక్టోబరులో విశాఖలోని వీఎంఆర్‌డీఏ డెక్ భవనాన్ని జోన్ తాత్కాలిక కార్యాలయానికి కేటాయించారు. జోనల్ మేనేజర్, కొందరు ఉన్నతాధికారులను నియమించారు. దీంతో గత ఏడాది డిసెంబరు నుంచి అనధికారికంగా కార్యకలాపాలు మొదలయ్యాయి. జూన్ ఒకటి నుంచి కొత్త జోన్ కార్యకలాపాలు అధికారికంగా ఆరంభం కానున్నాయి. ఇప్పటివరకు విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్ రైల్వే మేనేజర్లు (డీఆర్‌ఎంలు) సికింద్రాబాద్‌లో ఉండే దక్షిణ మధ్య రైల్వే జీఎంకు నిత్యం రిపోర్ట్ చేస్తున్నారు. వాల్తేరు డీఆర్‌ఎం భువనేశ్వర్‌లో ఉండే తూర్పుకోస్తా రైల్వే జీఎంకు రిపోర్ట్ చేస్తున్నారు. జూన్ ఒకటి నుంచి విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, విశాఖపట్నం డీఆర్‌ఎంలు.. విశాఖలో ఉండే దక్షిణ కోస్తా జీఎంకు నిత్యం రిపోర్ట్ చేస్తారు. నాలుగు డివిజన్లలో జరిగే భద్రతాపరమైన పనులు, రైళ్ల రాకపోకలు, ఆలస్యంగా నడిచే రైళ్ల వివరాలు.. తదితరాలన్నీ కొత్త జీఎంకు తెలియజేస్తారు. ఈ నాలుగు డివిజన్లకు సంబంధించిన నిర్ణయాలన్నీ దక్షిణ కోస్తా జోన్ జీఎం ఆదేశానుసారం అమలు చేయనున్నారు.

# హైదరాబాద్ ఒక టెక్ మెట్రోపాలిస్

ఏఐ, క్లౌడ్‌కంప్యూటింగ్, హైపర్‌స్కేల్ డేటా సెంటర్ మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్రం గణనీయంగా ముందుకు వెళ్తోందని పేర్కొంది. హైదరాబాద్ ఒక టెక్ మెట్రోపాలిస్‌గా మారిందని.. హైటెక్‌సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ ప్రాంతాలు అగ్రశ్రేణి ప్రతిభను ఆకర్షించే ప్రపంచస్థాయి వసతులతో కూడిన క్యాంపస్‌లుగా మారాయని తెలిపింది. ప్రభుత్వం తీసుకుంటున్న విధానపరమైన నిర్ణయాలతో భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వివరించింది. తెలంగాణ డేటాసెంటర్లు, ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ రంగాలు దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తున్న విధానంపై అసోచామ్, పీడబ్ల్యూసీ సంయుక్తంగా నివేదిక విడుదల చేశాయి. ప్రత్యేక ఏఐ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి పరిశ్రమలతో ఒప్పందం చేసుకోవాలని, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని ఈ నివేదిక సూచించింది.

ముఖ్యాంశాలు, సూచనలు.. ఐటీ కారిడార్‌లో పెద్దఎత్తున డేటా సెంటర్లతో పురపాలక ఆదాయం 15% పెరిగింది. విదేశీ పెట్టుబడులు ఆర్థిక స్థిరత్వాన్ని పెంచాయి. భూమి కేటాయింపులు, సబ్సిడీల కన్నా వీటి ఏర్పాటుతో దీర్ఘకాలిక ఆర్థిక లాభాలు ఎక్కువ. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాలతో హైదరాబాద్ దేశంలోనే అత్యంత ముఖ్యమైన ఐటీ హబ్‌లలో ఒకటిగా నిలిచింది. పరిశ్రమలకు 24 గంటల నిరంతర విద్యుత్తు సానుకూలాంశం. రాష్ట్రం అగ్రశ్రేణి విద్యాసంస్థల కేంద్రంగా ఉంది. యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ, ఏఐకేఏఎం, గ్లోబల్ ఏఐ ఇన్నోవేషన్ హబ్ సంస్థలు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా ఇంజినీరింగ్, భవిష్యత్తు సాంకేతికలకు అనుగుణంగా నిపుణులను తీర్చిదిద్దుతున్నాయి. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ వంటి ద్వితీయ, తృతీయశ్రేణి నగరాలకు ఐటీ విప్లవాన్ని విస్తరించడంతో రాజధాని వెలుపలా ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. 2023-24తో పోలిస్తే ఐటీ ఎగుమతులు 16.6% వృద్ధితో 2024-25 నాటికి రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఐటీ ఉద్యోగుల సంఖ్య 9.39 లక్షలకు చేరింది. హైదరాబాద్ 1,500 కన్నా ఎక్కువ ఐటీ, ఐటీఈఎస్ కంపెనీలకు కేంద్రంగా ఉంది. దేశవ్యాప్తంగా జీసీసీల్లో 20 శాతానికి పైగా ఇక్కడే ఉన్నాయి. రెండేళ్లలో తెలంగాణ వివిధ రంగాల్లో పెట్టుబడులను, ప్రధాన జీసీసీలను ఆకర్షించింది. గత ఏడాది అక్టోబరు నాటికి కొత్తగా 40 జీసీసీలు హైదరాబాద్‌కి వచ్చాయి. ఇది దేశంలోనే అత్యధికం.

మూడంచెల వ్యూహం.. 2025-26: ఐటీ, డేటాసెంటర్ పెట్టుబడుల్లో వేగం పెంచేందుకు అనుమతులు, భూకేటాయింపు ప్రక్రియ వేగం చేయాలి. పరిశ్రమల భాగస్వామ్యంతో క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ ఇన్‌ఫ్రాలో యువతకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. 2027-28: ట్రాన్స్‌మిషన్ నష్టాలు, భూసేకరణ వ్యయం తగ్గించేందుకు మాడ్యులర్ డేటా సెంటర్లు నిర్మించాలి. 2029-30: ఏఐ పరిశోధనలను వాణిజ్య కార్యకలాపాల్లోకి తీసుకువచ్చేందుకు టీహబ్ వంటి కేంద్రాలను విస్తరించడం ద్వారా స్టార్టప్‌లు, విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య సహకారం పెంచాలి. ఏకీకృత జాతీయ విధానం ద్వారా విద్యుత్తు, టెలికాం, పర్యావరణం, మున్సిపల్ అనుమతులు ఒకేచోట అందించాలి.

## యూనిఫైడ్ కార్డ్ రూపొందించాలి
# సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు...

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో ఉండేలా 'సమగ్ర సంక్షేమ కార్డును (యూనిఫైడ్ కార్డ్ ) రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డ్ ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలని సూచించారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని... అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితర ఉన్నతాధికారుల సమీక్షలో సీఎం ఈ విషయాన్ని ప్రత్యేకంగా చర్చించారు.సమగ్ర సంక్షేమ కార్డ్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకేచోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు. నిజమైన అర్హులకు పథకాలు మరింత ఖచ్చితంగా చేరుతాయన్నారు. అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

ప్రత్యేక యునిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచన

'ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ ప్రభుత్వ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు. ఈ కార్డ్‌లో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, ఇన్సూరెన్స్ పథకాలు, ప్రభుత్వం తీసుకువస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను కూడా ఈ కార్డ్‌కు అనుసంధానించాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## ట్రబుల్ షూటర్ నుంచి కింగ్ మేకర్..
# ఇప్పుడు కింగ్.. డీకే ప్రస్థానం ఇదే

మొదటి పేజి తరువాయి

కర్ణాటక నూతన సారథిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. 28న (గురువారం) ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కార్యాలయానికి సమర్పించారు. దీంతో డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధమైంది. అయితే ఈ స్థాయికి చేరడానికి ఆయన ప్రయాణం పూలపాన్పు కాదు. 1980లలో విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించిన శివకుమార్, 1989లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా, ఇప్పటివరకు ఎనిమిదిసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై 'అపజయం ఎరుగని నేత'గా తన పట్టు నిలుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి కష్టకాలం వచ్చిన ప్రతీసారీ డీకే శివకుమార్ ముందుండి సమస్యలను పరిష్కరించేవారు. అందుకే ఆయనకు పార్టీలో 'ట్రబుల్ షూటర్' అనే పేరు స్థిరపడింది. అయితే, ఆయన రాజకీయ జీవితంలో అత్యంత కఠినమైన దశ కూడా ఎదురైంది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయనను అరెస్ట్ చేయడంతో సుమారు 50 రోజులు తిహార్ జైలులో గడపాల్సి వచ్చింది. "బీజేపీలో చేరండి, లేదంటే జైలుకు వెళ్లండి అని నాకు రెండు దారులు చూపారు. నేను జైలుకే వెళ్లాను" అని శివకుమార్ ఆ రోజులను పలు సందర్భాల్లో గుర్తుచేసుకున్నారు. ఆయన జైలులో ఉన్నప్పుడు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ స్వయంగా వెళ్లి పరామర్శించడం అప్పట్లో రాజకీయంగా సంచలనం సృష్టించింది. జైలు నుంచి బయటకు వచ్చాక మరింత బలపడిన శివకుమార్, కేపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో అహర్నిశలు శ్రమించారు. సిద్ధరామయ్య ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా, బెంగళూరు నగర అభివృద్ధి శాఖ మంత్రిగా కాంగ్రెస్ ప్రకటించిన ఐదు గ్యారెంటీల అమలులో కీలక పాత్ర పోషించారు. అంతకుముందు, ఆయన ఇంధన శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలోనే ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్కులలో ఒకటైన పావగడ సోలార్ పార్క్ రూపుదిద్దుకుంది. ఇప్పుడు, ఎన్నో సవాళ్లు, రాజకీయ అడ్డంకులను అధిగమించి, పార్టీ అధిష్టానం ఆశీస్సులతో దశాబ్దాల తన కలను సాకారం చేసుకుంటూ కర్ణాటక ముఖ్యమంత్రిగా పాలనా పగ్గాలు చేపట్టనున్నారు.

## దేశానికి రుతుపవనాల షాక్..
## ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం!

ఢిల్లీ: ఈ ఏడాది దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తన తాజా నివేదికలో వెల్లడించింది. 2026 రుతుపవనాలకు సంబంధించి విడుదల చేసిన దీర్ఘకాలిక అంచనాల ప్రకారం, జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో వర్షపాతం దీర్ఘకాల సగటు (ఎల్‌పీఏ)లో కేవలం 90 శాతానికి పరిమితం కావొచ్చని తెలిపింది. ఈ అంచనాల్లో 4 శాతం అటూఇటూగా మార్పులు ఉండొచ్చని పేర్కొంది. దీంతో ఈసారి వర్షపాతం 'సాధారణం కంటే తక్కువ' కేటగిరీలోకి వస్తుందని, ఇది వ్యవసాయ రంగం, జలవనరులు, దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ అంచనాలకు ప్రధాన కారణంగా పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న ఎల్ నినో పరిస్థితులను ఐఎండీ పేర్కొంది. ఎల్ నినో సాధారణంగా రుతుపవన వ్యవస్థను బలహీనపరుస్తుంది. మరోవైపు, రుతుపవనాలకు మేలు చేసే ఇండియన్ ఓషన్ డైపోల్ (ఐఓడీ) ప్రస్తుతం తటస్థంగా ఉందని, రుతుపవన కాలంలో కూడా అలాగే కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో, ఈ సీజన్‌లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యేందుకు 84 శాతం అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది. ఇటీవలి సంవత్సరాలలో ఇది అత్యంత బలహీనమైన రుతుపవన సీజన్లలో ఒకటిగా నిలిచిపోయే ప్రమాదం ఉంది. ప్రాంతాల వారీగా చూస్తే.. దేశంలోని అధిక వర్షాధార వ్యవసాయ ప్రాంతాలు ఉండే 'మాన్‌సూన్ కోర్ జోన్'లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉంటుందని అంచనా వేశారు. ఈశాన్య భారతంలో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉండగా, వాయువ్య, మధ్య, దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో లోటు వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ తెలిపింది. అయితే, వాయువ్య, ఈశాన్య, తూర్పు భారతంలోని కొన్ని ప్రాంతాలతో పాటు దక్షిణ ద్వీపకల్పంలోని తూర్పు భాగాలలో అక్కడక్కడా సాధారణం నుంచి అధిక వర్షపాతం కురవవచ్చని పేర్కొంది. ఇక, జూన్ నెలకు సంబంధించి దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ హెచ్చరించింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, బీహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, గుజరాత్ వంటి పలు రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువ వడగాడ్పులు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నీటి యాజమాన్య పద్ధతులు, కరవును తట్టుకునే విత్తనాల ఎంపిక వంటి ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సలహా ఇచ్చింది. జులై నెలకు సంబంధించిన పూర్తిస్థాయి అంచనాలను జూన్ చివరి వారంలో విడుదల చేయనున్నట్లు ఐఎండీ వెల్లడించింది.

## కాలుష్య రహిత గోదావరి పుష్కరాలపై ప్రణాళిక

అమరావతి: గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల పరిధిలో పుష్కరాల నిర్వహణ నిమిత్తం 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు.పుష్కరాల నిర్వహణ నిమిత్తం ఆరు జిల్లాల పరిధిలో గుర్తించిన 262 పంచాయతీలను మురుగురహితంగా తీర్చిదిద్దడంతోపాటు గోదావరి నదిలో కాలుష్య కారక వ్యర్థాల విడుదలను నిలువరించేందుకు నిరంతర పర్యవేక్షణా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. కాలుష్యరహిత గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం 'స్వచ్ఛ గోదావరి -- పవిత్ర పుష్కరాలు' పేరిట రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. పుష్కరాల నిర్వహణ నిమిత్తం ఆరు జిల్లాల పరిధిలో గుర్తించిన 262 పంచాయతీలను మురుగురహితంగా తీర్చిదిద్దడంతోపాటు గోదావరి నదిలో కాలుష్య కారక వ్యర్థాల విడుదలను నిలువరించేందుకు నిరంతర పర్యవేక్షణా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో మురుగు నిర్వహణతోపాటు పారిశ్రామిక కాలుష్య పర్యవేక్షణకు ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూం ఏర్పాటు చేసి, నిరంతర ప్రత్యక్ష పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యవేక్షణ బాధ్యతను ప్రధాన నదుల కాలుష్య నివారణకు ఏర్పాటు చేసిన అత్యున్నత స్థాయి టాస్క్ ఫోర్స్ కి అప్పగించనున్నట్టు స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో చేపట్టాల్సిన మురుగు నివారణా చర్యలపై అధికారులకు పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అందుకోసం అవసరం అయితే వీబీ జీ రాం జీ, స్వచ్ఛాంధ్ర, కాలుష్య నియంత్రణ మండలి నిధులను కూడా వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.

### గ్రామాల్లో మ్యాజిక్ డ్రెయిన్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మాణం

గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల పరిధిలో పుష్కరాల నిర్వహణ నిమిత్తం 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు. ఉప ముఖ్యమంత్రి వారి కార్యాలయ అధికారులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, అటవీ, పర్యావరణ శాఖల ముఖ్యకార్యదర్శి, కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శుల సమన్వయ సమావేశం నిర్వహించి 262 పంచాయతీలను పుష్కరాల నాటికి మురుగు విడుదల రహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ?ప్రతి రోజూ గోదావరిలో గ్రామీణ ప్రాంతాల మురుగు 8.38 మిలియన్ లీటర్లు కలుస్తున్నట్లు గుర్తించారు. ఈ మురుగు నిర్వహణకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గృహ వినియోగ మురుగు నీటి నియంత్రణ, నిర్వహణ కోసం వీబీ జీ రాం జీ పథకం కింద మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. బ్లాక్ వాటర్ నిర్వహణ కోసం సామాజిక ఇంకుడు గుంతల తరహా నిర్మాణాలు, ఇండివిడ్యువల్ హౌస్ హోల్డ్ ట్విన్ పిట్స్ చేపట్టాలని తెలిపారు. కాలువలు, డ్రెయిన్ల ద్వారా మురుగు నేరుగా గోదావరి నదిలోకి విడుదల కాకుండా పంచాయతీ సిబ్బందితో నిరంతర పర్యవేక్షణా బృందాలు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు.

VIGNAN PATRIKA APTEL/2024/89102

విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)




# డిఎస్ ఈలో అవకతవకలు జరిగాయి.....

వైసీపీ విద్యాసంఘం నిరసన అడ్డుకున్న చిన్న బజారు పోలీసులు.....

పోలీసులకేసులకు బేదిరేదే లేదు...





**నెల్లూరు సిటీ.. మే 29/(విజ్ఞాన్ ప్రతి నిధి )..:** రాష్ట్ర వ్యాప్తంగాఇటీవల జరిగిన డి ఎస్ ఈ పరీక్ష ఫలితాలో అనేక అనుమానాలు తలెట్టుతున్నాయని వీటి ని ప్రశ్నిస్తే ఒక వైపు బెదిరింపులు. మరోవైపు పోలీసులు అక్రమ కేసులు బనా ఇస్తున్నారని ఆరోపణలు చేశారు వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి శుక్రవారం వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రభుత్వవైఖరి పై వి ఆర్ సీ సెంటర్ లో నిరసన తెలిపిన బైటయించారు... దీనికి పోలీసులు అభ్యంత్రం తెలిపీ వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు... విషయం తెలుసుకన్న కాకాణి పోలీస్ స్టేషన్ వద్దకు వస్తున్నారని సమాచారం రావడం తో పోలీసులు వారిని విడిచి పెటేసారు.. ఈ సందర్బంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడు తూ పాలన మొత్తం లోకేష్ చేస్తున్నాడని అతని చదువు లేకపోతే అతనికి విద్యా శాఖ మంత్రి పదవి ఇవ్వడం ఏమిటని ప్రశ్నంచారు.. విద్యార్థి సంఘాల నేతలకు మద్దత్తు తెలిపారు...

# నెల్లూరు జిల్లా ఉద్యమ నిర్మాత కామ్రేడ్ జక్కా వెంకన్న....

సిపిఎం సీనియర్ నాయకులు కటికాల వెంకటేశ్వర్లు.



నెల్లూరు జిల్లా ఉద్యమ నిర్మాత కామ్రేడ్ జక్కా వెంకన్న ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా గూడూరు సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు సీనియర్ నాయకులు కటికాల వెంకటేశ్వర్లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ జక్కా వెంకన్న భూస్వామి కుటుంబంలో జన్మించి పేదల హక్కుల కోసం జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసిన గొప్ప మార్క్ స్ట్ నాయకుడని 1930 నవంబర్ మూడున నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా దామరమడుగు గ్రామంలో జక్కా రమణారెడ్డి,శంకరమ్మ దంపతులకు జన్మించారని ప్రాథమిక విద్య దామరమడుగులో ఉన్నత విద్య బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరులో కొనసాగిందని దక్షిణ కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య పెద్దమ్మ మనవడు కావడం వల్ల చిన్నతనం నుంచే ఆయన భావజాలంతో ప్రభావితులయ్యారని సుందరయ్య స్ఫూర్తితో తన పేరులోని కుల చిహ్నమైన రెడ్డిని తొలగించుకొని చట్టబద్ధంగా వెంకయ్యగా మార్చుకున్నారని అంతేకాకుండా తనకు వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమిని సైతం పేదలకు పార్టీకి అంకితం చేశారని, జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపక కార్యదర్శిగా 1967 లో బాధ్యతలు చేపట్టి నిరుపేదలకు వేలాది ఎకరాల భూములు దక్కేలా భూపోరాటాలను నడిపారని, ప్రజా ప్రతినిధిగా 1985 మరియు 1994 లలో నెల్లూరు జిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభ కు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజా సమస్యలపై శాసనసభలో గళం వినిపించారని ఆయన చివరి శ్వాస విడిచేంతవరకు మార్క్ స్ట్ సిద్ధాంతాలకు కట్టుబడి సామాన్య జీవితం గడిపారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గూడూరు సిపిఎం పార్టీ కార్యదర్శి జోగి శివకుమార్ నాయకులు పామంజి మణి, బి.వి.రమణయ్య అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, పి.శ్రీనివాసులు,ఎస్.డి. రఫీ, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు వివిధ నైపుణ్యాలు నేర్చుకోవాలి

ఫొటో – కలవపాములలో కిశోరి వికాసం కార్యక్రమంలో మాట్లాడుతున్న చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి (ప్రశాంతి)



**దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి ,ఉయ్యూరు:** కిశోర బాలికలు విద్యతో పాటు వివిద రకాల నైపుణ్యాలు గల కోర్సులు నేర్చుకోవాలని చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి వి ప్రశాంతి అన్నారు. మండలంలోని కలువపాముల అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కిశోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యతోపాటు కుట్టు, కంప్యూటర్, ఇతర కోర్సుల్లో నైపుణ్యత పెంచుకుని నిర్దిష్టమైన లక్ష్యంతో ఎదగాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ బేబీసరోజిని అన్నారు. అంగ న్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాజేంద్రప్రసాద్కు పుట్టిన రోజు వేడుకలు

ఫొటో – టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ నాయకులు)



**విజ్ఞాన్ దినపత్రిక కృష్ణాజిల్లా ప్రతి నిధి ,ఉయ్యూరు :** తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్కు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాజేంద్రప్రసాద్ను ఉదయం ఆయన నివాసంలో పలువురు నాయకులు కలిసి పుష్పగుచ్చాలు అందచేసి పూలమాలలతో ముంచెత్తారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, 30 సంవత్సరాలుగా ఆదరిస్తూ కుటుంబ సభ్యునిగా భావించి, రాజకీయంగా ఎదుగుదలకు కారకులెన ఉయ్యూరు ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్, సర్పంచ్ల సంఘం నాయకులు, పార్టీ మండల అధ్యక్షుడు కుటుంబరావు, ఏఎంసీ చైర్మన్ ప్రవీణ్, క్లస్టర్ ఇన్చార్జ్ వి శ్రీనివాసరావు, కె వాసు, అంజిబాబు, ఫణి, అజ్మతుల్లా, వీర శ్రీనివాస్, రామకృష్ణ, రామినేని కుటుంబయ్య తది తరులు రాజేంద్రప్రసాద్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రేమ

నిన్ను నిన్నుగా
ప్రేమించే వ్యక్తిని
చులకనగా చూడకు
ఎప్పటికీ వదలకు
తప్పకుండా అది
నీకే తెలుస్తుంది
అలా చేయడం నీకే నష్టం
నిన్ను పొగిడే వాళ్ళను మాత్రం
నువ్వు పోగుచేసుకుంటూ
నిజమైన వజ్రాన్ని
పోగొట్టుకోవద్దు
నీ మీద ప్రేమ తప్ప
ద్వేషం అనేది ఉండదు
దూరం పెరగవచ్చు
మాటలు తగ్గవచ్చు
చూడడం కుదరకపోవచ్చు
కలయిక ఆలస్యం కావచ్చు
ఎన్నాళ్ళైనా
ఎన్నేళ్ళైనా సరే
నీ మీద నాకు ఉన్న
ప్రేమ అనేది మాత్రం
ఎప్పటికీ చెదిరిపోదు

రచన : కె.మురళీ మోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385



# కావలి ఆర్టీసీ డిపో అభివృద్ధిపై ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రత్యేక ఫోకస్.

- కావలి ఆర్టీసీ డిపోలో పారిశుద్ధ్యం, ప్రయాణికుల సౌకర్యాలపై సమీక్ష
- ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి,ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ఆర్టీసీ ప్రాంగణాన్ని పరిశీలన
- పలువురు వద్ద అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.





**కావలి: విజ్ఞాన్ దినపత్రిక న్యూస్ :** కావలి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి వసతి,టాయిలెట్లు, డిపోలో అమ్ముతున్న వస్తువుల నాణ్యత తదితర అంశాలపై కావలి శాసనసభ్యులు కావ్య



కృష్ణారెడ్డి, నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, డిపో మేనేజర్, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.ముందుగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి కలిసి డిపో ప్రాంగణాన్ని పరిశీలించి ప్రయాణికులకు అందుతున్న సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యలు, అవసరాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కావలి పట్టణ నడిబొడ్డున ఉన్న ఆర్టీసీ డిపో ప్రజలకు ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే ఈ డిపో ద్వారా ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు సేవలు పొందుతున్నారని తెలిపారు. మహిళా శక్తి పథకం అమలులోకి వచ్చిన తర్వాత మహిళల ప్రయాణాలు గణనీయంగా పెరిగాయని, ఇప్పటివరకు సుమారు 65 లక్షల మంది ప్రయాణికులు ఈ డిపో ద్వారా రాకపోకలు సాగించారని వెల్లడించారు. ఈ సేవల ద్వారా ఆర్టీసీకి రూ.27 కోట్లకు పైగా



ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో రోటరీ క్లబ్ సహకారంతో రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రయాణికులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం అభినందనీయమన్నారు.జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల రవాణా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువు మానేయకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకువస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, మౌలిక సదుపాయాలతో పాటు ఉచిత బస్సు పాసులు అందిస్తూ ఆర్టీసీ సేవలను విద్యార్థులకు చేరువ చేస్తున్నట్లు తెలిపారు.కావలి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఆర్టీసీ సేవలు విస్తరించాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త రూట్లు, కొత్త బస్సులు, అదనపు సదుపాయాలు తీసుకురావాలని అధికారులతో చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో డ్రైవర్లు, కండక్టర్లు, అధికారులు అంకితభావంతో పనిచేస్తున్నారని అభినందించారు.డిపోలో శానిటేషన్ సమస్యలు, తాగునీటి సమస్యలు, టాయిలెట్ల నిర్వహణ వంటి అంశాలపై కూడా ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు.మున్సిపల్ అధికారులు సమన్వయంతో డిపో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆర్టీసీ డిపోలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకోకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. వన్టౌన్ పోలీస్ సీఐ ఆధ్వర్యంలో ప్రతిరోజూ ప్రత్యేక బృందాలు రాత్రి 12 గంటల వరకు డిపో వద్ద గస్తీ నిర్వహిస్తున్నాయని చెప్పారు. ప్రయాణికులకు భద్రత కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ప్రజల సూచనలు, ప్రయాణికుల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కావలి ఆర్టీసీ డిపో అభివృద్ధికి అవసరమైన బస్సులు, సిబ్బంది, ఇతర సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనల మేరకు డిపోలో ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాత టాయిలెట్ల స్థానంలో కొత్త సదుపాయాలు ఏర్పాటు చేయడం, డిపోలో పరిశుభ్రత, పెయింటింగ్ తదితర అంశాలపై అధికారులు చర్యలు చేపడతారని చెప్పారు. ఎమ్మెల్యే సూచించిన అన్ని అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ....కావలి =ుజ డిపోలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు ఉచిత మినరల్ ఆర్.ఓ ప్లాంట్ ప్రారంభం.....

- ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, =ుజ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం..
- స్వయంగా ఆర్.ఓ నీటిని తాగి నాణ్యతను ప్రశంసించిన ఎమ్మెల్యే..
- రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలను అభినందించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి
- =ుజ డిపో పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..








**కావలి,: విజ్ఞాన్ దినపత్రిక న్యూస్ :** కావలి పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు ఉచిత మినరల్ వాటర్ ఆర్.ఓ వాటర్ ప్లాంట్ను కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి , =ుజ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి గారితో కలిసి ఘనంగా ప్రారంభించారు.రిబ్బన్ కట్ చేసి ప్లాంట్ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే స్వయంగా ఆర్.ఓ నీటిని తాగి నీటి నాణ్యత అద్భుతంగా ఉందని ప్రశంసించారు. తరువాత అక్కడ ఉన్న ప్రయాణికులకు స్వచ్ఛమైన తాగునీటిని అందజేశారు.ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు వచ్చే కావలి ఆర్టీసీ డిపోలో స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ఆర్.ఓ ప్లాంట్ ద్వారా ప్రయాణికులకు ఆరోగ్యకరమైన తాగునీరు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేయాలనే ఉద్దేశంతో కావలి రోటరీ క్లబ్ ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా కావలి రోటరీ క్లబ్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, గారిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.కావలి పట్టణంలో ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలను రోటరీ క్లబ్ విజయవంతంగా నిర్వహిస్తోందని కొనియాడారు.ప్రజా సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.అనంతరం ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చీరలను పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య సిబ్బంది సేవలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో =ుజ అధికారులు, రోటరీ క్లబ్ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు,మహిళలు, ప్రయాణికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# 2025 డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సిట్టింగ్ జడ్జి లేదా సిబిఐ విచారణ జరిపించాలి...

దర్శి ఎమ్మెల్యే డాక్టర్. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి...








**ఒంగోలు మే 29 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో:** 2025 డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సిట్టింగ్ జడ్జి లేదా సిబిఐ తో విచారణ జరిపించాలని దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్. బూచేపల్లి శివప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టూడెంట్ వింగ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో అనేక డీఎస్సీ లో నిర్వహించారని ఎప్పుడు ఇటువంటి సమస్యలు రాలేదని అన్నారు. 16, 347 పోస్టులు కోసం మూడు లక్షల 36వేల మంది నిరుద్యోగులు రాత్రి అనక పగలనకా కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం రావాలి అని చదువుకొని పరీక్షలు రాస్తే కావాలని నీకు డబ్బులు ఇచ్చిన వారికి ఒక్కో పోస్టు 15 లక్షల రూపాయలకు అమ్ముకొని వారికి మాత్రమే మెసెజ్ లు పంపించి పోస్టులు భర్తీ చేశారు అని అన్నారు.డీఎస్సీ పోస్టులను పప్పు బెల్లం ల అమ్మకున్నారు అని విమర్శించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు కుమారుడు లోకేష్ విద్యాశాఖ మంత్రి గా ఉండి అక్రమాలకు పాల్పడిన వారిని అక్రమాలు చేసిన వారిని శిక్షించకుండా 200 మంది బాధితులు కోర్ట్ కి వెళితే వారిని బెదిరిస్తున్నారని అన్నారు. ఇది మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ అని అన్నారు. 2% వున్న స్పోర్ట్స్ కోటాను 3% పెంచి అక్రమాలకు తెర లేపారని అన్నారు. కావున 2025 డీఎస్సీ లో అర్హులైన వారికి న్యాయం చేయాలి అని డీఎస్సీ అక్రమాలపై సిట్టింగ్ జడ్జి తో విచారణ లేదా సిబిఐ తో విచారణ జరిపించాలని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు.యుద్ధం కారణం చూపి స్కూల్ పిల్లకు పంపిణి చేయాల్సిన కిట్ లను ప్రభుత్వం ఆపాలనే కుట్ర చేస్తున్నారు అని వెంటనే స్కూల్ విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభం లోనే కిట్లు పంపిణి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి,ఒంగోలు ఇంచార్జ్ చుండూరు రవి, రాష్ట్ర ప్రచార వింగ్ అధ్యక్షులు కాకుమాను రాజశేఖర్,రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర రావు,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు రవీంద్రా రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కటారి శంకర్, జిల్లా ప్రచార వింగ్ అధ్యక్షులు శేషా రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు బొట్ల సుబ్బారావు.

# సంక్షేమం, అభివృద్ధి.. ప్రజల కోసమే "పల్లె వీక్షణ"







**సైదాపురం,విజ్ఞాన దిన పత్రిక రిపోర్టర్ , మే 29 :** ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత చేరవేయడమే లక్ష్యంగా సైదాపురం మండలం కొమ్మిపాడు గ్రామంలో "పల్లె వీక్షణ" కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో అందుతున్న ప్రభుత్వ సేవలను, అభివృద్ధి పనులను వారు స్వయంగా పరిశీలించి వివరాలు అడిగితెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా కలెక్టర్, ఎమ్మెల్యేలు తొలుత గ్రామశివారులో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనుల వద్దకు వెళ్లారు. అక్కడ పని చేస్తున్న కూలీలతో మాట్లాడి, వారికి అందుతున్న వేతనాలు, కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని వారు సందర్శించారు. అక్కడ చిన్నారులతో కాసేపు మమేకమై, ముచ్చటించారు. పిల్లల అభ్యసన సామర్థ్యాలను, రైమ్స్, అక్షరాల గుర్తింపును కలెక్టర్, ఎమ్మెల్యేలు స్వయంగా పరీక్షించి అభినందించారు. కేంద్రంలో పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం నాణ్యతను పరిశీలించి, గర్భిణులు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు.స్థానిక రైతు సేవా కేంద్రం (=దీఖ)లో నిమ్మ సాగు చేస్తున్న రైతులతో కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎమ్మెల్యే రామకృష్ణప్రత్యేకంగాసమావేశమయ్యారు. నిమ్మ పంట దిగుబడులు, మార్కెటింగ్ ధరలు, శీతల గిడ్డంగుల వసతి, ఎదుర్కొంటున్న సవాళ్లపై రైతులతో సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు ప్రభుత్వం తరపున పూర్తి సాంకేతిక, ఆర్థిక సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు భరోసా ఇచ్చారు.గ్రామ వీధుల్లో పర్యటిస్తున్న సమయంలో స్థానిక ప్రజలు పలు సమస్యలను కలెక్టర్, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలు, వినతులపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యలను ఏమాత్రం అలసత్వం వహించకుండా తక్షణమే పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. ఎక్కువగా భూ సమస్యలు, పెన్షన్ లు కోసం అర్జీలు వచ్చినట్లు కలెక్టర్ హిమాన్షు శుక్ల వెల్లడించారు. సిమెంట్ రోడ్డు కోసం ఆ గ్రామస్తులు అడిగిన రోడ్డుకు తక్షణ నిధులు విడుదల కు ఆదేశించారు.కలిచేడు ఇనామ్ గ్రామం ఆన్ సెటిల్ మెంట్ నుండి సెటిల్ మెంట్ చేయమని కలిచేడు గ్రామం భూ సమస్య తరపున మండల జనసేన పార్టీ నుంచి వచ్చిన అర్జిని ఆర్డీఓ నాగ సంతోషిణి అనుష కి ఆ అర్జీ వినతిని కలెక్టర్ హిమాన్షు శుక్ల పరిష్కారంకుఆదేశించారు.అనంతరం ఎం ఎల్ ఏ జిల్లా కలెక్టర్ లు కలిసి ఆ సభలో సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 11 మందికి గాను దాదాపు 16 లక్షలు రూపాయలు ను బాధితులకు అందజేశారు. రెండేళ్ళ లో ఒక్క సైదాపురం మండలం లో 136 కోట్ల రూపాయల అభివృద్ధిని చేశామని ఎం ఎల్ ఏ కురుగొండ్ల రామకృష్ణ చెప్పారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జమ్మూకాశ్మీర్ క్యాంప్ లో సత్తాచాటిన క్విస్ ఎన్ సీసీ విద్యార్థి అభిషేక్...

- మౌంటేయినింగ్ క్యాంప్ లో పాల్గొన్న అభిషేక్
- అభినందించిన యాజమాన్యం



**ఒంగోలు మే 29 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐడీఎస్ విభాగానికి చెందిన ఉంగరాల జాషువా అభిషేక్ అద్భుతమైన అవకాశాన్ని పొందాడు. జమ్మూకాశ్మీర్ లో జరిగిన స్పెషల్ అడ్వెంచర్ కోర్స్ లో పాల్గొని సత్తాచాటాడు. ప్రకాశం జిల్లా నుంచి కేవలం అభిషేక్ మాత్రమే ఈ క్యాంప్ కి ఎంపికయ్యాడు. మే 14 నుంచి 23 వరకు జరిగిన మౌంటెయినింగ్ స్పెషల్ క్యాంప్ లో పాల్గొన్న అభిషేక్ మౌంటేయినింగ్, హిల్ క్లైంబింగ్, 100 మీటర్స్ స్విమ్మింగ్, టెంట్ పిచ్చింగ్ తదితర అంశాల్లో శిక్షణ పొందాడు. జిల్లా స్థాయిలో పలు అంశాల్లో వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి శిక్షణలో పాలుపంచుకునే అవకాశాన్ని దక్కించుకున్నాడు అభిషేక్.ఈ సందర్భంగా అభిషేక్ ని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి ప్రశంసించారు.ఎన్ సీసీ క్యాడెట్లు మరిన్ని విజయాలు సాధించాలని, దేశభక్తిని పెంపొందించుకుని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.విద్యార్థిని అభినందించిన వారిలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఏఐఎమ్ హెచ్ వోడీ డాక్టర్ లక్ష్మీ వరప్రసాద్, స్టూడెంట్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ వాసుబాబు, ఎన్ సీసీ కేర్ టేకర్ నీలయ్ తదితరులు ఉన్నారు. ఈ క్యాంప్ లో తను అనేక విషయాలను బాగా అవగాహన కలిగిందని, ఎన్ సీసీని ప్రోత్సహిస్తూ, తాము క్యాంప్ లకు వెళ్లేందుకు ప్రోత్సహిస్తున్న యాజమాన్యానికి అభిషేక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. క్విస్ కళాశాలలో శిక్షణ శిబిరం క్విస్ కళాశాలలో జరుగుతున్న,ఎన్ సీసీ ఏటీసీ శ×ఎ స్పెషల్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ లో ఎన్ సీసీ క్యాడెట్లకు వివిధ అంశాలపై శిక్షణ అందిస్తున్న విషయంలో తెలిసిందే. దాంట్లో భాగంగా సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడటంపై ప్రత్యేక శిక్షణ అందించారు. సహాయక చర్యల్లో పాల్గొనే సమయంలో సీపీఆర్ చేయడం తెలిసి ఉంటే ఎన్నో ప్రాణాలు కాపాడొచ్చు అందుకే క్యాంప్ లో భాగంగా ఎన్ సీసీ విద్యార్థులకు దీనిపై శిక్షణ అందించారు.

VIGNAN PATRIKA APTEL/2024/89102
విజ్ఞాన పత్రిక తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)


# సెక్స్ వర్కర్ లపై సుప్రీంకోర్టు కీలక తీర్పు



స్వచ్ఛందంగా వేశ్యగా మారడం నేరం కాదన్న సుప్రీంకోర్టు స్వచ్ఛందంగా వ్యభిచార వృత్తిని (వేశ్యావృత్తి) ఎంచుకోవడం నేరం కాదని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు విచారణ జరిపిన జస్టిస్ జె.బి. పర్దివాలా మరియు జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం, వయోజనులు తమ ఇష్టపూర్వకంగా ఈ వృత్తిని చేసుకునే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కులో భాగమని తేల్చి చెప్పిన సుప్రీంకోర్టు. 18 సంవత్సరాలు నిండిన లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిని వయోజనులుగా పరిగణిస్తారు. లైంగిక కార్మికులు కూడా భారత రాజ్యాంగం ప్రకారం గౌరవం, సమాన రక్షణ పొందే హక్కు కలిగిన వృత్తి నిపుణులు. పోలీసుల వేధింపులకు అడ్డుకట్ట: సెక్స్ వర్కర్లు స్వచ్ఛందంగా ఈ వృత్తిలో ఉన్నప్పుడు వారిని పోలీసులు వేధించడం, అరెస్టు చేయడం లేదా శిక్షించడం చేయకూడదని ఆదేశించిన సుప్రీం ధర్మాసనం. దాడులు (రైడ్స్) జరిగినప్పుడు వారిని బలవంతంగా రెస్క్యూ హోమ్స్ లేదా షెల్టర్లకు తరలించరాదని స్పష్టం చెప్పిన సుప్రీంకోర్టు లైంగిక కార్మికులకు చట్టపరమైన హక్కులు ఉన్నప్పటికీ, వ్యభిచార గృహాలు (దీతీశ్త్రీవశ్రీం) నడపడం మరియు ఇతరులను బలవంతంగా లేదా అక్రమ రవాణా (ఎబఘ్రఅ ఎతీఘటటఅఎఎఅఅస్త్ర) ద్వారా ఈ కూపంలోకి దించడం చట్టరీత్యా నేరం. కండోమ్‌లు కలిగి ఉండటం సెక్స్ వర్కర్‌కు వ్యతిరేకంగా నేరంగా పరిగణించరాదని... వారి ప్రైవసీని దెబ్బతీసేలా పోలీసులు వ్యవహరించవద్దన్న సుప్రీంకోర్టు

# ఏడుకొండల స్వామి ఏడు శనివార వ్రతాలు

--- ధర్మకర్త చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్,



ధర్మవరం, మే, 29, : ధర్మవరం పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడుకొండలస్వామి ఏడు శనివార వ్రతములను నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ అర్చకులు రాజేష్ ఆచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మకర్త జగదీశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము నిర్వహించే ఏడు శనివారాల వ్రతమును ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. జూలై 18వ తేదీ శనివారం నుండి సెప్టెంబర్ 12వ తేదీ వరకు (ప్రతివారంలో శనివారం) ఏడుకొండలస్వామి పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి గల భక్తాదులు ఆలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ వ్రతం చేయడం వలన కుటుంబంలోని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. వివాహం కాని వారికి వివాహం, సంతానం లేని వారికి సంతానం జరిగిందని వారు తెలిపారు. భగవంతుని నమ్మకముతో ఇలాంటి వ్రతములు పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి శనివారము ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పూజలు నిర్వహిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు అర్చకులు రాజేష్ ఆచార్యులు సెల్ నెంబర్ 9985245013 కు సంప్రదించాలని తెలిపారు. కావున ఆసక్తి గల భక్తాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ధర్మవరం షిరిడి సాయిబాబా దేవాలయంలో కోలాట సంబరాలు



ధర్మవరం, మే, 29, : ధర్మవరం పట్టణం లోని స్థానిక షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు అత్యంత, వైభవంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా నార్సింపల్లి గ్రామానికి చెందిన కనకదుర్గ కోలాటం బృందం వారు ప్రదర్శించిన 'భక్తకోలాటం' భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వారు వేసిన కోలాట నృత్యాలు చూసి ఆలయానికి విచ్చేసిన భక్తులు ముగ్ధులయ్యారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కనకదుర్గ కోలాటం బృందం ప్రదర్శన చాలా అద్భుతంగా ఉందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఈ బృందం ఇలాంటి మరెన్నో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రదర్శనలో శ్రీ కనకదుర్గ కోలాట బృందం డైరెక్టర్ చంద్రశేఖర్, డైరెక్టర్ అండ్ కొరియోగ్రాఫర్ రజియా, టీం సూపర్వైజర్ అరుణ మరియు బృంద సభ్యులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

## ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలి

--- జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్



అనంతపురం, మే,29,: జిల్లాలో ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే పంపించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా ఇంచార్జి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి నెడ్ క్యాప్, జాతీయ రహదారులు, రైల్వే, సోలార్ ప్రాజెక్టులు, ఏపీఐఐసీ, సంబంధించిన అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, భూ బదలాయింపులను పెండింగ్ లేకుండా వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఏపీఐఐసీ భూములకు సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎన్.హెచ్ 544డిలో మిగిలిపోయిన పనులకు సంబంధించిన భూసేకరణ, రైల్వే, సోలార్ ప్రాజెక్టులు, ఏపీఐఐసీ, వివిధ ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే పూర్తి చేసి పంపించాలన్నారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం మున్సిపాలిటీలలో సిపేజ్ ట్యాంక్ ప్లాంట్ లకి సంబంధించిన నివేదికను ఆయా మున్సిపల్ కమిషనర్ లతో మాట్లాడి పంపించాలని కళ్యాణదుర్గం ఆర్డీఓని ఆదేశించారు. మాజీ సైనికులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, ఎన్.హెచ్ పిడి తరుణ్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, తహసీల్దార్లు, నెడ్ క్యాప్, రైల్వే, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహానాడు తీర్మానంపై నెల్లూరులో సంబరాలు..

చంద్రబాబు, లోకేశ్ చిత్రపటాలకు పాలాభిషేకం

33% మహిళా రిజర్వేషన్లపై హర్షం.. నెల్లూరులో భారీ కేక్ కట్ చేసిన నారీమణులు

పూటకో పార్టీ మారే వలస పక్షి రోజా.. కపిర రేవతి ఘాటు విమర్శలు

ఆ నోరు తాటిమట్టా? రోజాపై నెల్లూరు టీడీపీ మహిళా అధ్యక్షురాలు నిప్పులు

# నెల్లూరు నర్తకీ సెంటర్లో తెలుగు మహిళల గర్జన



నెల్లూరు నర్తకీ సెంటర్ సాక్షిగా తెలుగు మహిళలు సరికొత్త ఇతిహాసానికి నాంది పలికారు. మహానాడు వేదికగా నారీమణులకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న యువనేత నారా లోకేశ్ చారిత్రాత్మక ప్రతిపాదన పట్ల నెల్లూరు జిల్లా తెలుగు మహిళా విభాగం హర్షోల్లాసాలతో ఊగిపోయింది. ఈ అద్భుత ఘట్టాన్ని పురస్కరించుకుని నర్తకీ సెంటర్ వేదికగా ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్న ఎన్టీఆర్, సీఎం నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేశ్ ల చిత్రపటాలకు నారీమణులు భక్తిశ్రద్ధలతో పాలాభిషేకం నిర్వహించి, భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మహిళా పక్షపాత టీడీపీ వర్ధిల్లాలి.. చంద్రబాబు, లోకేశ్ ల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ వందలాది మంది మహిళలు చేసిన ఆకాశాన్ని తాకే నినాదాలతో నెల్లూరు నగరం ఒక్కసారిగా హోరెత్తిపోయింది.



మొదటినుంచి మహిళా అభ్యున్నతికే కట్టుబడిన పార్టీ టీడీపీ అని, నాడు మహిళలకు చట్టసభల్లో అవకాశం ఇచ్చి, ఆస్తిలో భాగం కల్పించడంతో పాటు సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని, వితంతు పెన్షన్లను ప్రవేశపెట్టిన ఘనత అన్న ఎన్టీఆర్ కే దక్కుతుందని ఈ సందర్భంగా మహిళా లోకం ఘనంగా స్మరించుకుంది.?ఇదే వేదికపై నుంచి టీడీపీ పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి మాజీ మంత్రి రోజాపై సింహగర్జన చేశారు. తాము రోజాలాగా పూటకో పార్టీ మారే వలస పక్షులం కాదని.. అసలు రోజాది నోరో, లేక తాటిమట్టో అర్థం కావడం లేదంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధినేత చంద్రబాబు నాయుడు, స్థానిక మంత్రి నారాయణ ఆదేశాల మేరకు తాము నెల్లూరు అభివృద్ధి పనుల్లో దూసుకుపోతుంటే.. అధికారం కోల్పోయినా అహంకారం తగ్గకుండా, ఇంకా ఆ మదంతోనే విర్రవీగుతూ మహానాడుపై రోజా అడ్డగోలు కూతలు కూస్తోందని రేవతి ధ్వజమెత్తారు. కుక్కతోకను ఎంత పీకినా ఎలా వంకర తీర్చలేమో, వైస్సార్సీపీ నేతల బుద్ధిని కూడా అలా మార్చలేమని ఎద్దేవా చేశారు. నాడు 9 శాతంగా ఉన్న మహిళా రిజర్వేషన్ ను నేడు 33 శాతానికి పెంచాలని మహానాడులో చారిత్రాత్మక తీర్మానం చేసి మహిళా పక్షపాతులుగా నిలిచిన సీఎం చంద్రబాబు నాయుడు, యువనేత లోకేశ్ లకు, తమకు అండగా నిలుస్తున్న మంత్రి నారాయణకు నెల్లూరు తెలుగు మహిళల తరపున కపిర రేవతి శతకోటి కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తాసిన్,?52వ డివిజన్ కార్పొరేటర్ రేష్మా,?54వ డివిజన్ కార్పొరేటర్ సఫీయా,?స్టేట్ మహిళా నాయకురాలు భూలక్ష్మి,?క్లస్టర్స్ శైలమ్మ,అన్నపూర్ణ,?3వ డివిజన్ అధ్యక్షురాలు విజయమ్మ,?మహిళా క్లస్టర్స్ శ్రీలక్ష్మి, శిల్ప, గౌసియా, చందన , పెద్ద ఎత్తున టిడిపి మహిళా నేతలు , నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

# సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

--- వరుసగా రెండవ శుక్రవారం 74 ఉదేగోళం గ్రామంలో ఒక నెల..ఒక నియోజకవర్గం

--- పాల్గొన్న ప్రభుత్వ విప్, జిల్లా ఇంచార్జి తదితరులు

అనంతపురం,మే, 29,: రాయదుర్గం మండలంలోని 74 ఉదేగోళం గ్రామంలో వరుసగా రెండవ శుక్రవారం ఒక నెల..ఒక నియోజకవర్గం..నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ వేరువేరుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతుల నుంచి సమస్యలను తెలుసుకుని వారి నుంచి వినతి పత్రాలను విప్, జిల్లా ఇంచార్జి కలెక్టర్




స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ వరుసగా రెండవ వారం ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం కింద 74 ఉదేగోళం గ్రామానికి జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా, మండల అధికారులు క్రమం తప్పకుండా ఈ గ్రామానికి రావడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వారికి సహకరించి పరిష్కరించుకోవాలని, ఈ కా ర్య క్ర మా న్ని ఉపయోగించుకోవాలన్నారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలతో పాటు మిగిలిన సమస్యలు కూడా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ 74 ఉదేగోళం గ్రామంలో ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం వరుసగా రెండవ వారం కూడా నిర్వహించడం జరిగిందన్నారు. సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఈరోజు 25 అర్జీలను ప్రజల నుంచి స్వీకరించడం జరిగిందన్నారు. అలాగే గతవారం 36 అర్జీలను స్వీకరించడం జరిగిందని, అందులో రీసర్వేకి సంబంధించి రెండు అర్జీలను పరిష్కరించడం జరిగిందని, అన్ని అర్జీలు పురోగతిలో ఉన్నాయని, నిర్దేశిత సమయంలోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, తహసీల్దార్ హరికుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్ట్ ఆఫ్ లివింగ్‌కు 45 ఏళ్లు..

# ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా 5 జాతీయ కార్యక్రమాల ప్రారంభం

బెంగళూరులో జరిగిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ 45వ వార్షికోత్సవ వేడుకల్లో ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ ఐదు కీలక జాతీయ కార్యక్రమాలను ప్రారంభించారు. గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ సేవలను ప్రశంసిస్తూ ప్రత్యేక తపాలా బిళ్లను కూడా ఆవిష్కరించారు. యువత, విద్య, స్టార్టప్‌లు, పర్యావరణ పరిరక్షణ, మానవ అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ 45 ఏళ్ల సేవా ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా భారత ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ ఐదు కీలక జాతీయ కార్యక్రమాలను ప్రారంభించారు. ఇదే సందర్భంగా గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ 70వ జన్మదిన వేడుకలు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యక్తిగత శ్రేయస్సు, సామాజిక మార్పు, ప్రపంచ శాంతి కోసం ఆర్ట్ ఆఫ్ లివింగ్ చేసిన సేవలను గుర్తిస్తూ ప్రత్యేక స్మారక తపాలా బిళ్లను కూడా ఆవిష్కరించారు. ప్రారంభించిన ఐదు ప్రధాన కార్యక్రమాల్లో.. యువతకు ఉపాధి, సివిల్ సర్వీసుల దిశగా శిక్షణ ఇచ్చే "యూత్ కెరీర్ ఎక్సలెన్స్ ప్రోగ్రామ్", భారతీయ జ్ఞాన సంప్రదాయాలను ఆధునిక విద్యతో అనుసంధానించే "ఫ్యాకల్టీ ఆఫ్ ఈస్టర్న్ నాలెడ్జ్ సిస్టమ్స్", స్టార్టప్‌లకు ప్రోత్సాహం అందించే "ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఇన్నోవేషన్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ ఇన్‌క్యూబేషన్", మానసిక ఆరోగ్యం, చైతన్యం, మానవ సామర్థ్యాలపై పరిశోధనలు చేసే "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ కాన్షియస్‌నెస్ స్టడీస్ అండ్




హ్యూమన్ పొటెన్షియల్" ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే పర్యావరణ కార్యక్రమం "ఈకో శాంతి" ఉన్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని తెలిపారు. ప్రస్తుతం ఈ సంస్థ 182 దేశాల్లో పనిచేస్తోందని పేర్కొన్నారు. "అంతర్గత శాంతే బాహ్య సామరస్యానికి పునాది" అనే భావనతో 45 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఈ ఉద్యమం కోట్లాది మందిని ప్రభావితం చేసిందన్నారు. గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ గురించి మాట్లాడుతూ.. "ఆయన చిరునవ్వు, వినయం, ప్రేమ ప్రతి ఒక్కరి మనసును తాకుతాయి. ఆయన గొప్పతనంలో మానవత్వం స్పష్టంగా కనిపిస్తుంది" అని ప్రశంసించారు. గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ మాట్లాడుతూ.. "ధ్యానం ఇప్పుడు విలాసం కాదు.. ఆరోగ్యకరమైన, ఒత్తిడి లేని జీవితానికి అది అవసరం" అని పేర్కొన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని 192 దేశాలు గుర్తించడం ఇందుకు నిదర్శనమన్నారు. "జీవితంలో జ్ఞానం, ధ్యానం, సంగీతం ఎప్పుడూ ఉండాలి" అని యువతకు సందేశం ఇచ్చారు. అలాగే "భయం, ద్వేషం, ఒత్తిడి లేని వసుధైవ కుటుంబకాన్ని నిర్మిద్దాం. శాంతియుత ప్రపంచం.. శాంతియుత వ్యక్తుల నుంచే ప్రారంభమవుతుంది" అని పిలుపునిచ్చారు.కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ మాట్లాడుతూ.. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఉద్యమానికి కర్ణాటక నేల పుట్టినిల్లు కావడం గర్వకారణమన్నారు. గురుదేవ్ శాంతి స్థాపన కోసం ప్రపంచవ్యాప్తంగా చేసిన కృషిని కొనియాడారు. ఈ నెల పొడవునా జరిగిన వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, సర్బానంద సోనోవాల్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, నటుడు రజనీకాంత్, విక్రాంత్ మాస్సే, పారిశ్రామికవేత్తలు ముకేశ్ అంబానీ, అనంత్ అంబానీ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఆశ్రమ సందర్శనలో భాగంగా ఉపరాష్ట్రపతి శ్రీ శ్రీ గురుకులాన్ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. గోశాల, ప్రతాప్ గణపతి ఆలయం, సోమనాథ జ్యోతిర్లింగ అవశేషాలను దర్శించారు. అలాగే ఆర్ట్ ఆఫ్ లివింగ్ "ఇంట్యూషన్ ప్రోగ్రామ్"లో పిల్లలు ప్రదర్శించిన ప్రతిభను కూడా వీక్షించారు. మొత్తంగా.. ఆర్ట్ ఆఫ్ లివింగ్ 45 ఏళ్ల సేవా ప్రయాణం కేవలం ఒక ఆధ్యాత్మిక సంస్థ విజయగాథ మాత్రమే కాకుండా.. శాంతి, సేవ, మానవతా విలువలతో ప్రపంచాన్ని కలిపే ఉద్యమంగా నిలిచిందనే భావన ఈ వేడుకల ద్వారా వ్యక్తమైంది.

# అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం.. ట్రంప్ ఆమోదంపైనే ఉత్కంఠ!

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించే దిశగా ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. కొనసాగుతున్న శాంతి చర్చల నేపథ్యంలో, కాల్పుల విరమణను 60 రోజుల పాటు పొడిగించేందుకు అమెరికా - ఇరాన్‌లు ఒక ప్రాథమిక ఒప్పందానికి వచ్చాయి. ఈ రెండు దేశాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం, కాల్పుల విరమణను పొడిగించడంతో పాటు ఇరాన్ అణు కార్యక్రమంపై కూడా అధికారిక చర్చలు ప్రారంభం కానున్నాయి.ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించే దిశగా ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. కొనసాగుతున్న శాంతి చర్చల నేపథ్యంలో, కాల్పుల విరమణను 60 రోజుల పాటు పొడిగించేందుకు అమెరికా -- ఇరాన్‌లు ఒక ప్రాథమిక ఒప్పందానికి వచ్చాయి. ఈ రెండు దేశాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం, కాల్పుల విరమణను పొడిగించడంతో పాటు ఇరాన్ అణు కార్యక్రమంపై కూడా అధికారిక చర్చలు ప్రారంభం కానున్నాయి. ప్రసిద్ధ వార్తా సంస్థ 'ఏఎఫ్‌పీ' (ూఖీూ), 'యాక్సియోస్' (ూఞఇఅశీం) కథనాల ప్రకారం, ఈ ప్రతిపాదిత ముసాయిదాపై మంగళవారం నాటికి ఇరుపక్షాల మధ్య దాదాపు అన్ని అంశాలు ఖరారయ్యాయి. అయితే, ఈ ఒప్పందం అధికారికంగా అమలులోకి రావాలంటే ఇరుదేశాల అగ్ర నాయకత్వం యొక్క తుది ఆమోదం తప్పనిసరి. ఈ ప్రతిపాదిత అవగాహన ఒప్పందానికి సంబంధించి అన్ని వివరాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు వివరించినట్లు ఆ దేశ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. అయితే ట్రంప్ దీనిపై ఇంకా తన తుది నిర్ణయాన్ని ప్రకటించలేదు. "ఈ ఒప్పందాన్ని లోతుగా పరిశీలించడానికి నాకు మరికొన్ని రోజులు సమయం కావాలి" అని




ట్రంప్ అన్నట్లు యాక్సియోస్ పేర్కొంది. వైట్ హౌస్ నుండి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతే ఈ ఒప్పందం తదుపరి దశకు చేరుకుంటుంది. ఈ 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందంలో అత్యంత వ్యూహాత్మకమైన అంశం హోర్ముజ్ జలసంధికి సంబంధించింది. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన ఈ జలమార్గం గుండా వెళ్లే నౌకల రాకపోకలు నిరాటంకంగా సాగాలని ఒప్పందంలో పేర్కొన్నారు. ఈ ఒప్పందం కుదిరితే, హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే అంతర్జాతీయ నౌకలపై ఇరాన్ ఎలాంటి సుంకాలు వసూలు చేయడానికి వీలుండదు. ఈ జలమార్గంలో భద్రతను పునరుద్ధరించడానికి, ఇరాన్ వచ్చే 30 రోజుల్లోగా అక్కడ అమర్చిన మందుపాతరలన్నింటినీ పూర్తిగా తొలగించాల్సి ఉంటుంది. "హోర్ముజ్ జలసంధిపై ఎవరూ ఏకపక్ష నియంత్రణ సాధించలేరని, అంతర్జాతీయ నౌకలను భయపెట్టలేరని" ఒక అమెరికా అధికారి స్పష్టం చేశారు. ఈ ఒప్పందం ప్రకారం, ఇరాన్ తన ఆర్థిక వ్యవస్థను కాపాడుకునేందుకు వీలుగా చమురు విక్రయాలపై ఉన్న కొన్ని కఠినమైన ఆంక్షలను సడలించడానికి అమెరికా సుముఖత వ్యక్తం చేసింది. ప్రతిగా, ఇరాన్ ఎలాంటి అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదనే కఠినమైన షరతును విధించారు. ఈ 60 రోజుల కాల్పుల విరమణ కాలంలో, ఇరాన్ వద్ద ఉన్న సుసంపన్నమైన యురేనియంను ఎలా సురక్షితంగా తొలగించాలనే దానిపై ఇరుదేశాలు ఒక నిర్ణయానికి రానున్నాయి. దీనితో పాటు, గతంలో అమెరికా స్తంభింపజేసిన ఇరాన్ నిధులను తిరిగి విడుదల చేయడంపై కూడా ఈ చర్చల్లో విస్తృతంగా మాట్లాడనున్నారు. ఈ ఒప్పందం గనుక కార్యరూపం దాల్చితే, పశ్చిమాసియాలో శాంతి స్థాపనకు, అంతర్జాతీయ ఇంధన మార్కెట్ స్థిరత్వానికి ఇది ఒక పెద్ద ముందడుగు కానుంది.

Printed by: komalagunta Nageswara Rao D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, Published by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Owned by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Printed at : Deepak roshan Graphics Digital&Mutt colour printers, D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, published at :D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Editor : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District,